## ప్రేమ జంట ఆత్మహత్యా యత్నం

మంగపేట, నవంబర్ 14: మండలంలోని మల్లూరు గుట్ట సమీపంలో సోమవారం సాయంత్రం ఓ ప్రేమ జంట పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కమలాపురానికి చెందిన యువతి, ఏటూరునాగారానికి చెందిన ఓయువకుడు ప్రేమించుకున్నారు. మంగళవారం మల్లూరు గుట్టకు వెళ్లే దారి వద్ద ఇద్దరు పురుగుల మందు తాగారు. ఆ తరువాత వారి కుటుంబ సభ్యులకు పురుగుల మందు తాగామని వాట్సాప్ ద్వారా వారు ఉన్న లొకేషన్‌ను పంపించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇద్దరిని ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ సంఘటనపై మంగపేట పోలీసులను వివరణ కోరగా, విషయం తెలిసిందని, అయితే తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## భవనం పైనుంచి పడి ఒకరి మృతి

బయ్యారం, నవంబర్ 14: భవనం పై నుంచి పడి ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. చెరువు ముందు కొత్తగూడెం గ్రామానికి చెందిన పాయం లక్ష్మీనారాయణ (38) గంధంపల్లికి చెందిన నాగేశ్వర రావు ఇంటి వద్దకు సెంట్రింగ్ పనులు చేసేందుకు వచ్చాడు. ఈ క్రమంలోనే అదుపు తప్పి భవనం పైనుంచి కింద పడ్డాడు. మహబూబాబాద్ దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడని తెలిపారు.

# భర్తను చంపించిన పార్టీ నీడన సీతక్క

- ఉద్యమ నేతలపై తప్పడు విమర్శలు
- ఓటమి భయంతో పిచ్చి ప్రేలాపనలు
- పదేండ్లు నియోజకవర్గంలో చేసిందేమిటో చెప్పాలి
- విలేకరుల సమావేశంలో ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి ఫైర్


విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి, పక్కన పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్

ములుగు, నవంబర్14 (నమస్తే తెలంగాణ) : ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటం చేసిన సీతక్క భర్త కుంజ రామును నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపిందని, భర్తను చంపిన ఆ పార్టీ నీడన సీతక్క చేరి రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌పై చౌకబారు విమర్శలు చేస్తూ ములుగు ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నదని నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి ఫైర్ అయ్యారు. మంగళవారం బండారుపల్లి రోడ్డులోని బీఆర్ఎస్ భవన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతక్క చేసిన ఆరోపణలను ఖండించారు. ఆదివాసీ బిడ్డనైన తనను అతి చిన్న వయస్సులోనే సీఎం కేసీఆర్ ములుగు నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో నిలిపి గెలిపించేందుకు ఉద్యమ నాయకులను ప్రచారానికి పంపించడంతో తన గెలుపు ఖాయమైందన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌పై దాడులకు పాల్పడుతూ అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే సీతక్క సైతం ఉద్యమ నాయకులపై విషం కక్కేలా దొంగ నోట్లు, కల్తీ మద్యం పంపిణీ చేస్తున్నారని పసలేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. పొంతనలేని మాటలతో నియోజకవర్గ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కాంట్రాక్టుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్న సీతక్క వైఖరిని తప్పు పడుతూ మావోయిస్టులు ఆమె వాహనాలను సైతం దహనం చేశారని తెలిపారు. పక్క రాష్ట్రాల్లో కాంట్రాక్టుల పేరుతో, కరోనా, వరద బాధితుల పేరుతో వసూళ్లు చేసిన కోట్లాది రూపాయలను 33 జిల్లాలలో పోటీ చేస్తున్న కాంట్రాక్టు అభ్యర్థులకు సీతక్క ఆర్థిక సాయం చేస్తున్నదన్నారు. గిరిజన బిడ్డగా తనకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ఇప్పటికైనా సీతక్క తన వైఖరిని మార్చుకొని గౌరవప్రదంగా ప్రచారం చేసుకోవాలన్నారు. చేసిన అభివృద్ధిని చెప్తూ ప్రజలను ఓట్లు అడగాలే కానీ, చిల్లర రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెన్నవిజయ్, నాయకులు తాటి కృష్ణ, కొమురం ధనలక్ష్మి పాల్గొన్నారు.



మంథనిలోని రాజగృహలో పార్టీలో చేరిన మహాముత్తారం మండలం కనుకునూరు ప్రజలు

## ప్రజలకు పథకాలను వివరించండి

- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం

మంథని, నవంబర్ 14: 'ప్రజల వద్దకు వెళ్లండి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరించండి' అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంథని రాజగృహలో కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్, ముత్తారం మండలం పారుపల్లికి చెందిన యువకులు, మంథని మండలం నగరంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మహబూబ్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు బూడిద రాజయ్య, మంథని లావణ్య పోచం, మోతె మనెమ్మ శ్రీనివాస్‌రెడ్డితో పాటు మరో 50 మంది, మహాముత్తారం మండలం కనుకునూర్ గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పుట్ట మధూకర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గాన్ని అనేక ఏండ్లు పాలించిన కాంగ్రెస్ అభివృద్ధిని విస్మరించిందని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. 2014లో ఎమ్మెల్యేగా తాను ఎన్నికైన తరువాత సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. రోడ్లు, వంతెనలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత తనకే దక్కిందన్నారు. ఓ వైపు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నా తల్లి పేరిట ఏర్పాటు చేసిన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా తాను అందించిన సేవలను నియోజకవర్గ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు. కార్యకర్తలంతా రాత్రింబవళ్లు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా శ్రమించాలని విజ్ఞప్తిచేశారు.

## గోదావరిలో దూకి వివాహిత ఆత్మహత్య

వాజేడు,నవంబర్,14 : కుటుంబ కలహాలలో గోదావరిలో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన చింత కామేశ్వరి (24) కుటుంబ కలహాల నేపథ్యంలో సోమవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. రాత్రి నుంచి వెతికిన కుటుంబ సభ్యులకు మంగళవారం సాయంత్రం కామేశ్వరి మృతదేహం గోదావరిలో కనిపించింది. దీనిపై వాజేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## వేయిస్తంభాల గుడిలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో కార్తీకమాసోత్సవాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ రాముల సునీత దేవాలయాన్ని సందర్శించి రుద్రాభిషేకం అనంతరం లాంఛనంగా పూజా కార్యక్రమాలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఈవోకు సూచించారు. అనంతరం ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ ఈ మాసమంతా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, రుద్రహోమాది కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా, 17న నాగులచవితికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో వెంకటయ్య తెలిపారు.


జ్యోతిప్రజ్వలన చేసి కార్తీక మాసోత్సవాలను ప్రారంభిస్తున్న దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ సునీత, గంగు ఉపేంద్రశర్మ

## పర్వతారోహణకు ఎల్బీ కాలేజీ కెడెట్ ఎంపిక

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో జరిగే పర్వతారోహణ, రాక్ క్లైంబింగ్‌కు ఎల్బీ కాలేజీ ఎన్‌సీసీ పదో తెలంగాణ బెటాలియన్ కెడెట్ బీ రాము ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ తెలిపారు. దేశంలోనే అత్యంత కఠినమైన ఈ పర్వతారోహణకు రాముకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రామును కాలేజీ చైర్మన్ నిరంజన్, సెక్రటరీ ఈ రాజేందర్, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే రాజేందర్‌రెడ్డి అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Wanted Teachers to Teach Primary Social and 1 to 7, English. Cont: KIWI PUBLIC SCHOOL, Kareemabad. Cell: 9849795066. NTW-00

★Need an Accountant (1-2 years Experience) and Pharmacist (0-2years) for reputed Hospital in Hanamkonda. Cont: 7337222096. NTW-00

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122. NT-314452

వెంటనే కావలెను

★హోమ్ కేర్ ప్రోడక్ట్ (Home Care Products) మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ యువకులు కావలెను. సంప్రదించండి సెల్: 8341679680. NTW-315346

CHANGE OF NAME

★I, VINOD KUMAR REDDY ALLAM (Old Name), R/o. H.No. 1-1-218/A/1, Prashanth Nagar, Waddepally, Hanamkonda Mandal, Hanumakonda Dist.-506004, Hereby I declare that, I have changed My Name to ALLAM VINOD REDDY (New Name). NTW-317

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565